## క్లుప్తంగా

### తపోవనాన్ని సందర్శించిన కంచి యూనివర్సిటీ వీసీ డాక్టర్ శ్రీనివాస్


తపోవనం పీఠాధిపతి సరస్వతీ మహాస్వామి ఆశీర్వచనం పొందుతున్న డాక్టర్ శ్రీనివాస్

**తుని రూరల్:** కుమ్మరిలోవలో తపోవనం ఆశ్రమాన్ని తమిళనాడులోని శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ విశ్వ విద్యాలయం (కంచి) రిజిస్ట్రార్, ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ గుళ్లపల్లి శ్రీనివాస్ సందర్శించారు. శనివారం తపోవనానికి వచ్చిన ఆయన ఆశ్రమంలో రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామిని దర్శించి, ఆశీర్వచనం పొందారు.

### ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**తుని రూరల్:** ఓటు వేసి దృఢమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మిద్దామని ఏపీఓ పి.నారాయణరావు అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో శనివారం తుని మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల పని ప్రదేశాల్లో కూలీలతో అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. డి.పోలవరం, ఎన్.సూరవరం, కేఓ మల్లవరం, టి.తిమ్మాపురం, తేటగుంట, హంసవరం, రాపాక, తాళ్లూరు తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. డి.పోలవరం, ఎన్.సూరవరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఏపీఓ పాల్గొన్నారు. ఓటు హక్కును తప్పనిసరిగా అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎఫ్ఏలు, టీఏలు, కూలీలు పాల్గొన్నారు.

### అజాతశత్రువు సత్యకృష్ణంరాజు


సభలో మాట్లాడుతున్న రఘురామ్

**తుని రూరల్:** జాతీయ ఉద్యాన బోర్డు మాజీ డైరెక్టర్ చోడ్రాజు సత్యకృష్ణంరాజు సేవలు చిరస్మరణీయమని, పార్టీలకు అతీతంగా తన నడవడికతో అజాతశత్రువుగా నిలిచిపోయాడని పలువురు పేర్కొన్నారు. శనివారం తేటగుంట శివారు స్ప్రేవన్ రిసార్ట్స్, కన్వెన్షన్స్‌లో సంతాప కార్యక్రమం జరిగింది. బీజేపీ జాతీయ కార్యదర్శి వారణాసి రామ్ మాధవ్, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి పి.రఘురామ్, ఆత్మ చైర్మన్ చోడ్రాజు రాంబాబురాజు, జిల్లా వ్యవసాయ విభాగం అధ్యక్షుడు, లోవ మాజీ చైర్మన్ బొంగు ఉమారావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు, బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత క్లిష్టమైన సమస్యతో వచ్చిన వారికైన మనోధైర్యం కల్పించిన ఘనత సత్యకృష్ణంరాజు సొంతమన్నారు. ఆయన సేవలను కొనియాడారు. అటువంటి నాయకుడు అకాల మరణం తీరని లోటన్నారు. ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.


### ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**తొండంగి:** ఉపాధి హామీ కూలీలకు ఎండ వేడిమి నుంచి ఉపసమనం కలిగించేందుకు కోదాడలో వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు బూర్తి నాని, సర్పంచ్ బూర్తి రత్నకుమారి ఆధ్వర్యంలో కోదాడ చెరువు పూడిక తీత పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు చల్లని మజ్జిగను అందజేశారు.

### పోలింగ్ బూత్‌ల పరిశీలన

**కోటనందూరు:** మండలంలో బొద్దవరం, కేఏ మల్లవరం, కేఓ అగ్రహారం, పాతకొట్టాం, ఎల్లీపేట గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఈఆర్‌ఓ కే రామలక్ష్మి శనివారం పరిశీలించారు. పోలింగు కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది, ఓటర్లకు కల్పించాల్సిన కనీస మౌలిక వసతులపై స్థానిక అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సిబ్బందంతా సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో విధిగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు, సెక్టార్ అధికారులు జీ అరుణ్‌కుమార్, కేజే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణుడికి ఘన స్వాగతం


యనమల కృష్ణుడికి స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు

**అన్నవరం:** తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాలలో వైఎస్సార్ సీపీ ఘన విజయానికి కృషి చేస్తానని పార్టీలో చేరిన తుని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యనమల కృష్ణుడు తెలిపారు. తాడేపల్లిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం శనివారం రాత్రి అన్నవరం వచ్చిన కృష్ణుడికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. సత్యదేవుని తొలిపాంచా వద్ద ఆయన పూజలు చేశారు. ఆయన వెంట మాజీ తుని ఎంపీపీ పోల్నాటి శేషగిరిరావు, అన్నవరం ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, ఎంపీటీసీ దడాల సతీష్, స్థానిక నాయకులు కొండపల్లి అప్పారావు, బలువు రాంబాబు, ఉదయ్, కృష్ణ, ప్రసాద్, సూరిబాబు, బుజ్జి పాల్గొన్నారు.

# ఊరిలోనే ఉన్నత చదువులు

- దశాబ్దాల కల సాకారం
- జూనియర్ కళాశాలగా కోటనందూరు హైస్కూలు అభివృద్ధి
- అడ్మిషన్లు ప్రారంభం
- ఫలించిన మంత్రి దాడిశెట్టి రాజా కృషి
- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



జూనియర్ కాలేజీ ఏర్పాటుపై ప్రచారానికి సిద్ధం చేసిన పోస్టర్


జూనియర్ కాలేజీ నిర్వహించనున్న తరగతి గదుల సముదాయం

**కోటనందూరు:** మండల కేంద్రం కోటనందూరులో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలనే ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారమైంది. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు హైస్కూలు ప్లస్(జూనియర్ కాలేజీ)గా అభివృద్ధి చెందింది. వచ్చే విద్యా సంవత్సరం(2024–25) నుంచి జూనియర్ కాలేజీలో తరగతులు ప్రారంభంకానున్నాయి. జూనియర్ కాలేజీ ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల అనుమతులు ఇప్పటికే ప్రభుత్వం నుంచి అందాయి. కాలేజీ నిర్వహణకు సంబంధించి హైస్కూలులో అధ్యాపక బృందం, తరగతి గదులు, విశాల క్రీడా ప్రాంగణం, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండగా కేవలం ఫర్నిచర్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) మాత్రమే రావాల్సి ఉంది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా చేసిన భగీరథ ప్రయత్నం కారణంగానే ఇక్కడ జూనియర్ కాలేజీ ఏర్పాటు కల సాకారమైంది. కోటనందూరులో జూనియర్ కాలేజీ ఏర్పాటుపై ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇదీ పరిస్థితి**

కోటనందూరు హైస్కూలులో 500కు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఏటా 150 నుంచి 200 మంది విద్యార్థులు పదో తరగతి పాసై బయటకు వస్తుంటారు. కోటనందూరు నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి వెళ్లాలంటే 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుని లేదా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సీపట్నం వెళ్లాల్సి వస్తోంది. కోటనందూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ అందుబాటులో లేకపోవడంతో చదువుపై ఆసక్తి ఉన్న పేద విద్యార్థులతో పాటు ఆడపిల్లలు చదువుకు దూరమైపోతున్నారు. గత 40 ఏళ్లుగా కోటనందూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బలంగా డిమాండ్ ఉన్నా గత పాలకులు పట్టించుకోలేదు. అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలను సైతం బట్టదాఖల చేశారు.

**మంత్రి రాజా ప్రయత్నంతో**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కోటనందూరులో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు మంత్రి దాడిశెట్టి రాజా భగీరథ ప్రయత్నం చేశారు. ఇక్కడ కళాశాల ఏర్పాటుకు రెండేళ్ల క్రితం నుంచే మంత్రి రాజా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే అల్లిపూడి కేజీబీవీలో జూనియర్ కాలేజీ(ఒకేషనల్ కోర్స్) ఉన్నందున మండలంలో మరో కాలేజీ ఏర్పాటుకు అవరోధాలు తలెత్తాయి. రెండేళ్ల క్రితానికే జరగాల్సిన కాలేజీ ఏర్పాటులో కొంతమేర జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో మంత్రి రాజా విశ్వప్రయత్నాలు చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేయించారు.

**విస్తృత ప్రచారం**

కోటనందూరు హైస్కూల్లో జూనియర్ కాలేజీ ఏర్పాటుపై హైస్కూలు సిబ్బంది ఇప్పటికే విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్, స్టేటస్ సందేశాలు, నేరుగా పాంప్లెట్స్ పంచడం ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్నారు. పది పాసైన విద్యార్థులంతా సర్వహంగులతో సిద్ధమైన ఇక్కడ జూనియర్ కాలేజీలో చేరాలని సూచిస్తున్నారు.

#### విద్యార్థులకు ఇబ్బంది లేకుండా..



కోటనందూరు పరిసర ప్రాంత ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. మండల కేంద్రంలో ప్రభుత్వ కాలేజీ లేక అనేక మంది పేద విద్యార్థులు, ఆడపిల్లలు ఉన్నత చదువుకు దూరమయ్యారు. కాలేజీ ఏర్పాటు ఎంతో సంతోషం. కాలేజీ ఏర్పాటుకు మంత్రి రాజా చేసిన కృషి పేద విద్యార్థల జీవితాలకు భరోసా ఇచ్చింది. కాలేజీ నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి.

– వెలగా వెంకటకృష్ణాజీ, కోటనందూరు

#### జూన్ ఒకటి నుంచి అడ్మిషన్లు



వచ్చే విద్యాసంవత్సరం నుంచి జూనియర్ కాలేజీ( హైస్కూల్ ప్లస్) ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయి. జూన్ ఒకటి నుంచి అడ్మిషన్లు ప్రారంభమవుతాయి. ఎంపీసీ, సీఈసీ గ్రూపులలో తరగతులు నిర్వహిస్తాం. పది పాసైన విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. కాలేజీ ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశాం.

– ఎస్.వేణుగోపాల్, జీహెచ్‌ఎం, కోటనందూరు హైస్కూలు

### పారిశుధ్య కార్మికుడికి సాయం


సరకులు అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

**ఏలేశ్వరం:** వివేకానందా సేవాసమితి ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పారిశుధ్య కార్మికుడు పెదపాటి ముసలయ్యకు శనివారం నిత్యావసర సరకులు అందజేశారు. సిరిపురంలో నివాసం ఉంటూ యర్రవరం గ్రామంలో పెదపాటి ముసలయ్య పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నాడు. రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీంతో సేవా సమితి మైరాల నాగేశ్వరరావు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు కుర్రా గోవింద్, అడపా శివప్రసాద్, కొల్లా శ్రీనివాస్, సాయిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనర్‌గా నాని నియామకంపై హర్షం


బొల్లి వెంకటేశ్వరరావు (నాని).

**ప్రత్తిపాడు:** వైఎస్సార్ సీపీ మండల యూత్ కన్వీనర్‌గా బొల్లి వెంకటేశ్వరరావు (నాని) నియామకంపై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల యూత్ కన్వీనర్ పదవి చేపట్టిన ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లి వెంటేశ్వరరావు (నాని)ని వైఎస్సార్ సీపీ నాయకుడు వరుపుల సూరిబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి, మాజీ సొసైటీ అధ్యక్షుడు జువ్వల చినబాబు, సర్పంచ్ బెంతుకుర్తి సుశీలాఅబ్బాయి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు తదితరులు అభినందించారు.

# సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి


రౌతులపూడిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంతబాబు

**రౌతులపూడి:** అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అంతా అండగా ఉండాలని ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన రౌతులపూడిలో ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక శివాలయం నుంచి వందలాది అభిమానులతో చైతన్యరథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం చేశారు. వారికి మహిళలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను, వైఎస్సార్ సీపీ వల్ల కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, వైఎస్సార్ సీపీ ముఖ్యనేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, సర్పంచు కటారి అర్జనమ్మ, డీసీసీబీ డైరెక్టరు పులి మధు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీశివకుమారి, ప్రత్తిపాడు జెడ్పీటీసీ బెహరా రాజేశ్వరి, అన్నవరం ట్రస్టుబోర్డు డైరెక్టరు దశి చిట్టిబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కాకి నాని, మండల కన్వీనర్ పి.తాతాజీ, దళిత నాయకుడు సత్యప్రకాశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోను వివరించండి


వి.కొత్తూరులో పార్టీలో చేరిన వారితో మంత్రి దాడిశెట్టి రాజా

- మంత్రి దాడిశెట్టి రాజా
- వి.కొత్తూరులో పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక

**తుని రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో–2024ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. శనివారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ ఆధ్వర్యంలో వి.కొత్తూరుకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ మంత్రి దాడిశెట్టి రాజా కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి అయిన తరవాత జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. అదేవిధంగా ఈసారి మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు కూడా అమలు చేస్తారని ప్రజలకు కార్యకర్తలందరూ వివరించాలన్నారు. అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పని చేయాలని పిలుపునిచ్చారు. యాచలపు బాబు, రాయవరపు రమేష్, సూరిశెట్టి యేసు, సాంబారు కృష్ణారావు, చుక్కా సత్యనారాయణ, పెదపాటి నాగేశ్వరరావు తదితరులు పార్టీలో చేరారు.

# వైఎస్సార్ సీపీతోనే మెరుగైన పాలన

- తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి
- గోకవరంలో రెండో రోజూ జోరుగా ఎన్నికల ప్రచారం


రామవరంలోని ప్రచారంలో పాల్గొన్న తోట రాంజీ


గోకవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి

**గోకవరం:** వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి అన్నారు. గోకవరంలో రెండో రోజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంజీవయ్యనగర్, బంగాళాపేట తదితర ప్రాంతాల్లో వారు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని ప్రభుత్వం గత ఐదేళ్లుగా అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తోట నరసింహంను జగ్గంపేట ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ని కాకినాడ ఎంపీగా గెలిపించాలన్నారు. వారి వెంట పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, నాయకులు సుంకర వీరబాబు, కర్రి సూరారెడ్డి, దాసరి రమేష్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కండెల్ల పెద్దిరాజు, ఎంపీటీసీలు తోలేటి రమ్యశ్రీ, ఉనుకూరి అసిరమ్మ, నరాలశెట్టి గౌతమి, నాయకులు అక్షింతల రాజా, నర్సయ్య, రాంప్రసాద్, యేసురత్నం, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

**రామవరం గ్రామంలో తోట రాంజీ ప్రచారం**

జగ్గంపేట: రామవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేట నియోజకవర్గ యువనేత, వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోటనరసింహం తనయుడు తోట రాంజీ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యూరి నాని, రామకుర్తి జగాల్, గుర్రం మహాలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచి చొప్పర్ల చిట్టిబాబు, నేతలు పాల్గొన్నారు.

# టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక


రాజపూడిలో పార్టీలో చేరినవారితో తోట నరసింహం

**జగ్గంపేట:** మండలంలోని రాజపూడి గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. రాజపూడిలో రాజీవ్ భవన్‌లో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త అత్తులూరి సాయిబాబు ఆధ్వర్యంలో వారందరూ శుక్రవారం రాత్రి జగ్గంపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పరిశీలకులు పాటి శివకుమార్, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాని, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, వైఎస్సార్ సీపీ నేతలు పెద్దాడ రాజబాబు, బండారు రాజా, కొత్తగా పార్టీలో చేరిన నేతలు బొడ్డు సత్తిబాబు, వియ్యపు నాగేశ్వరరావు, బీసపు తాతజీ, ద్వారపూడి చినబాబు, బొద్దపు పెదకాపు,చరకాని జియ్యన్న, చరకాని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే వారికి పార్టీలో గుర్తింపు


వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బారావు

**ఏలేశ్వరం:** కష్టపడే వారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. లింగంపర్తిలో శనివారం ప్రత్తిపాడు మండల యూత్ అధ్యక్షుడిగా నియమించిన బొల్లు వెంకటేశ్వరరావును ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలకు మేలు జరిగిందన్నారు. పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా అధికారం చేపట్టడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. పార్టీనేతలు వరుపుల సూరిబాబు, వరుపుల రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు యల్లయ్యపేటలో మంత్రి రాజా ఎన్నికల ప్రచారం

**తొండంగి:** ఎల్లయ్యపేటలో ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, తుని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు మంత్రి రాజా ఇంటింటా ప్రచారం చేస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

### 14 మందికి ఆదర్శం అవార్డులు


అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

**తుని రూరల్:** వేర్వేరు వృత్తులలో విశిష్ట సేవలు అందించిన 14 మందికి రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) ఆదర్శం అవార్డులు అందజేశారు. శనివారం తుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఒకేషనల్ సర్వీస్ అవార్డుల ఆదర్శం ) ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ హాజరయ్యారు. ఆయా వృత్తులలో సేవలు అందిస్తూ జీవించే వ్యక్తులను గౌరవించడం అభినందనీయమన్నారు. అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలియో నిర్మూలనకు ఫండ్ రూ.2.50 లక్షలను డిస్ట్రిక్ట్ గవర్నర్‌కు తుని రోటరీక్లబ్ ప్రతినిధులు అందజేశారు. అధ్యక్షుడు కేఎస్ఎల్ ఎస్ వర్మ, సెక్రటరీ కె.కిషోర్‌రెడ్డి, కోశాధికారి ఈశ్వర్ గణేష్, ఒకేషనల్ సర్వీస్ చైర్మన్ గ్రంధి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం

కోటనందూరులో వైఎస్సార్ సీపీ శ్రేణుల సమావేశంలో పార్టీ ఎన్నికల పరిశీలకుడు రఘురాం


సమావేశంలో మాట్లాడుతున్న ఒమ్మి రఘురాం

**కోటనందూరు:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని వైఎస్సార్ సీపీ తుని నియోజకవర్గ పరిశీలకుడు ఒమ్మి రఘురాం పిలుపునిచ్చారు. స్థానిక శివదుర్గ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం జగన్ కోసం సిద్ధం పేరుతో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఘురాం మాట్లాడుతూ పార్టీ నాయకులు, పార్టీ ప్రతినిధులంతా గడపగడపలో ప్రచారం చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు తెలియజేయాలన్నారు. పేద ప్రజల పక్షన నిలిచి వారికి మంచి చేసే మంత్రి దాడిశెట్టి రాజా, పార్లమెంటు అభ్యర్థి చెలమలశెట్టి సునీల్‌ను భారీ మెజారిటీ గెలిపించేందుకు అలుపెరగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ లగుడు శ్రీనివాసు, సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, లోవదేవస్థానం చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, మాజీ చైర్మన్లు లాలం బాబ్జీ, బొంగు ఉమారావు, తుని ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటకృష్ణాజీ, ఏపీబీ జిల్లా చైర్మన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**రౌతులపూడి:** ఈ ఏడాది నుంచి ప్రారంభం కానున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కోశ రాంబాబు తెలిపారు. మండలంలోని పదో తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన విద్యార్థినులు అంతా అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 99892 70667, 99485 37670 నంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

# రాజకీయాలకే ఆదర్శం.. జగనన్న సంక్షేమం


ధర్మవరంలో ప్రచారం చేస్తున్న ఊర్మిళ, ఆదిత్య సుబ్బారావు

**ప్రత్తిపాడు రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోడలు ఊర్మిళ అన్నారు. ధర్మవరంలో శనివారం ఆమె తన కుమారుడు ఆదిత్య సుబ్బారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం జగన్ తాజాగా వెల్లడించిన మేనిఫెస్టోలో ప్రస్తుత సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా వాటిలో కొన్నింటిని పెంచి ప్రజలకు మరింత లబ్ధి చేకూర్చనున్నట్టు ఆమె తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావును, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, సొసైటీ చైర్మన్ జువ్వల బాబులు, ఎంపీటీసీలు జువ్వల సుజాత, నానిపల్లి చంటి, ఉప సర్పంచ్ సీతారామరాజు, మాజీ సొసైటీ చైర్మన్ చినబాబు, పార్టీ నాయకులు దొరబాబు, సొసైటీ డైరెక్టర్లు బాబ్జి, నాని తదితరులు పాల్గొన్నారు.

**ఏలేశ్వరం:** పెద్దనాపల్లిలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకురాలు పర్వత జానకీదేవితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోడలు వీణ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని సమస్యలపై నిలదీయండి

**గోకవరం:** ఎన్నికల వేళ ఇంటింటికీ వచ్చి ఓట్లు అడిగే వివిధ పార్టీల నాయకులను సమస్యలపై నిలదీయాలని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నెల్లూరు జిల్లా నుంచి ప్రారంభమైన జనచైతన్య యాత్ర శనివారం రంపయర్రంపాలెం చేరుకుంది. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పలు కళారూపాలను ప్రదర్శించారు. గోకవరం ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బి.రమేష్, నాగేంద్ర, వల్లూరి రాజబాబు, కొండ దుర్గారావు, కుంచె అంచిబాబు, సుధాకర్, గంగా, కడితే సతీష్ తదితరులు పాల్గొన్నారు.